# నాటిన మొక్కలను సంరక్షించాలి

- హరితోత్సవంలో ప్రజాప్రతినిధులు, అధికారులు



చెన్నూర్ : మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనాగిల్డా, కౌన్సిలర్లు, అధికారులు



మందమర్రిలో మొక్కలు నాటుతున్న ప్రత్యేకాధికారి, జడ్పీ సీఈవో నరేందర్, కమిషనర్ రాజు

చెన్నూర్, జూన్ 19: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ప్రజాప్రతినిధులు సూచించారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెన్నూర్ పట్టణంలో తెలంగాణ హరితోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కుమ్మరికుంట మినీ ట్యాంకు బండ్‌తో పాటు పలు కాలనీల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనాగిల్డా, వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు మేడ స్రవంతి, వేముల శారద, చిలు



రామకృష్ణాపూర్ : మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్ పర్సన్, డీవై ఎఫ్ఆర్వో

కమారి శరణ్య, గర్రెపల్లి శాంతరాణి, రేవెల్లి మహేశ్, సుధాకర్, జోడు శంకర్, తుమ్మ రమేశ్, కమ్మల శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యుడు అయూబ్, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, పెండ్యాల లక్ష్మణ్, ఖలీల్, కొండపర్తి వెంకటరాజం, అరీఫ్, నాయిని సతీశ్, వేముల మహేందర్, మున్సిపల్ కమిషనర్ జీ గంగాధర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**భీమారంలో..**

భీమారం, జూన్ 19 : ప్రతి మొక్కనూ బతికించాలని డీఎల్పీవో ప్రభాకర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా భీమారం రైతు వేదిక వద్ద ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్ గద్దె రాంరెడ్డి మొక్కలు నాటారు. దాంపూర్‌లో దాంపూర్ సర్పంచ్ సంతోషం భాస్కర్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో సతీశ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు ఆత్కూరి రాము, మేముల శ్రీకాంత్ గౌడ్, వేముల ప్రణీత్ గౌడ్, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు హేమలత, కే లక్ష్మి, ఆశ కార్యకర్తలు స్వప్న, ఈసీ శ్రీనివాస్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, భీమారం బీట్ అధికారి శివ తదిరులు పాల్గొన్నారు.

**మందమర్రిలో..**

మందమర్రి, జూన్ 19: 'చెట్లు ఆరోగ్యానికి నిషానీ అని తెగనరికితే తప్పదు పరేషానీ' అని మందమర్రి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి, మంచిర్యాల జడ్పీ సీఈవో కే.నరేందర్ అన్నారు. మందమర్రి పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో హరితోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, మెప్మా ఆర్పీలు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో నరేందర్ మాట్లాడుతూ ఇంటింటా మొక్కలు నాటి పట్టణమంతా పచ్చదనంతో నింపేయాలన్నారు. అడవులు మానవ మనుగడకు జీవనాధారమని, పచ్చదనం మన ప్రగతికి సంకేతమని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హరితహారంలో భాగస్వాములై ఇండ్ల పరిసరాలు, ఖాళీ ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, డీఈ సుమతి, మేనేజర్ రాజేందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్, సీనియర్ అసిస్టెంట్లు వీ ప్రవీణ్, ఏ.రాణి, జూనియర్ అసిస్టెంట్ జాఫర్ అహ్మద్, వార్డు ఆఫీసర్ భిక్షపతి, పబ్లిక్ హెల్త్ వర్కర్ రాజశేఖర్, ఎన్విరాన్‌మెంట్ అధికారి గోపీకృష్ణ, సిస్టం మేనేజర్ శిరీశ్, డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బీ.శ్యాంబాబు, ఎంఐఎస్ ఆపరేటర్ కుమార్, మెప్మా టీఎంసీ రఘురాం, రిసోర్స్ పర్సన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

**జైపూర్‌లో..**

జైపూర్, జూన్ 19: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో హరితోత్సవం కార్యక్రమం నిర్వహించారు. జైపూర్, నర్సింగాపూర్, ముదిగుంట, రామరావుపేట. ఇందారం, టేకుమట్ల, శివ్వారం, కుందారం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు పాల్గొని మొక్కలు



జైపూర్ గురుకుల పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు, అధికారులు

నాటారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత పచ్చదనం పెంపొందించే కార్యక్రమంలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టారని, ఇందులో భాగంగా నాటిన మొక్కల వివరాలను అధికారులు తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అధికారులు హరితోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ మేడి సునీత, ఎంపీపీ గోదారి రమాదేవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరవిందరావు, ఎంపీడీవో సత్యనారాయణతో పాటు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు ఎంపీటీసీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**రామకృష్ణాపూర్‌లో..**

రామకృష్ణాపూర్, జూన్ 19: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రామకృష్ణాపూర్ (క్యాతనపల్లి) మున్సిపాలిటీలో సోమవారం ఘనంగా హరిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ నర్సరీ ముందుగా తెలంగాణ క్రీడా ప్రాంగణంలో మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో 450 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జీ వెంకటనారాయణ, ఫారెస్ట్ డీవైఎఫ్ఆర్వో సంతోష్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ మానస పుత్రిక 'తెలంగాణకు హరితహారం' చేపట్టి మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగిస్తున్నారు. మొక్కలు నాటడంతో పర్యావరణంలో తగు మార్పులు వచ్చి సకాలంలో తగినంత వర్షాలు పడుతాయని తెలిపారు. దీంతో చెరువులు, కుంటలు నిండి రైతులు చక్కగా పంటలు పండిస్తారని, దీంతో దుర్భిక్షం పోయి సుభిక్షం ఏర్పడుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకొని మొక్కలు పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, జాడి శ్రీనివాస్ పారిపెల్లి తిరుపతి, అలుగుల శ్రీలత, రామిడి ఉమాదేవి, పార్వతి విజయ, కో-ఆప్షన్ సభ్యులు కంభగోని సుదర్శన్‌గౌడ్, రజియా బేగం, డీవై ఎఫ్ఆర్వో సంతోష్, ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా కో-ఆర్డినేటర్ శ్రీధర్, సాదిక్ అలీ, ఆర్పీలు, ప్రజలు పాల్గొన్నారు.

**చెన్నూర్ మండలంలో..**

చెన్నూర్ రూరల్, జూన్ 19: చెన్నూర్ మండలంలో హరితోత్సవంలో భాగంగా మండలంలోని కిష్టంపేట, ఆస్నాద్, నాగాపూర్ గ్రామంలోని క్రీడా ప్రాంగణం ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి గ్రామపంచాయతీలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటాలని ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. నాటిన మొక్కలను సంరక్షించడం మన అందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ ఎంపీపీ మంత్రి బాపు, జడ్పీటీసీ మోతె తిరుపతి, వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపురెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చల్ల రాంరెడ్డి, సర్పంచ్ బుర్ర రాకేశ్ గౌడ్, ఎంపీటీసీ నగావత్ శ్రీనివాస్, ఏపీవో గంగా భవానీ, ఎంపీవో అజ్మత్ అలీ, ఐకేపీ ఏపీఎం ప్రమీల, పంచాయతీ సెక్రటరీ దివాకర్‌రావు బీఆర్ఎస్ నాయకులు తాళ్లపెల్లి కిరణ్ గౌడ్, రమేశ్ తదితరులున్నారు.



భీమారం : మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



భీమారం : మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

## బాధితులకు చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న ప్రభుత్వ విప్ బాల్క సుమన్



చెక్కు అందజేస్తున్న ప్రభుత్వ విప్ బాల్క సుమన్

చెన్నూర్, జూన్ 19: చెన్నూర్ నియోజకవర్గంలో విద్యుత్ ప్రమాదాలతో నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన నష్టపరిహారాన్ని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 16మంది బాధితులకు ప్రభుత్వం రూ. 15.60లక్షలు మంజూరయ్యాయి. ఆ చెక్కులను చెన్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన బాధితులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంత్రి బాపు, జడ్పీటీసీ మోతె తిరుపతి, వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపు రెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బాల్క ఫౌండేషన్ చేయూత



మల్లయ్య దశదిన కర్మకు హాజరైన బీఆర్ఎస్ నాయకులు

మందమర్రి, జూన్ 19: మందమర్రిలోని 22వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు రవివర్మ తండ్రి కొండ్రు మల్లయ్య దశదిన కర్మ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సహాయం చేశారు. రవివర్మ తండ్రి ఇటీవల మరణించగా సోమవారం దశదిన కార్యక్రమం నిర్వహించారు. మల్లయ్య చిత్రపటం వద్ద బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు రూ.10 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే.రవీందర్, పట్టణ ఇన్‌చార్జి బత్తుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొంగల తిరుపతి రెడ్డి, మద్ది శంకర్, రాచర్ల రవి కుమార్, గుడ్ల రమేశ్, ఎర్ర రాజు, భట్టు రాజ్‌కుమార్, 12వ వార్డు అధ్యక్షుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జైపూర్ మండల పద్మశాలీ సంఘం కార్యవర్గం



సమావేశంలో పద్మశాలీ కుల సంఘం సభ్యులు

జైపూర్, జూన్ 19: అఖిల భారత పద్మశాలీ సంఘం అనుబంధంగా పద్మశాలీ సంఘం మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం సుధాకర్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు, సింగరేణి పద్మశాలీ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ చిలువేరు సదానందం, మంచిర్యాల టౌన్ ప్రధాన కార్యదర్శి నీలి శ్రీనివాస్(సోము శ్రీనివాస్), జిల్లా నాయకత్వం మర్త మారుతి, గుండు తిరుపతి, అవిడపు గణేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జైపూర్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జైపూర్ మండల అధ్యక్షుడిగా వేముల మల్లేశ్, ప్రధాన కార్యదర్శిగా దుస్స భూమన్న(అవినాష్), ఉపాధ్యక్షుడిగా ఆడిచెర్ల రాజయ్య, ఇప్పపెల్లి బాపు, కార్యదర్శులుగా బొద్దున రాజన్న, అవిడపు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులు అంకం వెంట స్వామి, మంతెన నరేశ్, కోశాధికారిగా అవిడపు చంద్రశేఖర్ కార్యవర్గ సభ్యులుగా భోగే వెంకటేశ్వర్లు, చిలకానీ వెంకన్న, దుస్స భాస్కర్, ఇప్పలపెల్లి రాజు, బల్లా రవి(ఇందారం), గుండు సుధాకర్, రామ్ మల్లేశ్, బొద్దున జగ్గయ్య, మర్త బుచ్చయ్య, తదితరులున్నారు.